పాఠశాల పేరు: ________________________________

# సంగ్రహణాత్మక మూల్యాంకనం – I (SA-I) 2026–27

## ఏడవ తరగతి — తెలుగు (ప్రథమ భాష)

తెలుగు మాధ్యమం & ఆంగ్ల మాధ్యమం (ఉమ్మడి)

### నమూనా ప్రశ్నాపత్రం — సెట్ B

**సమయం:** 2 గంటల 45 నిమిషాలు **గరిష్ఠ మార్కులు:** 80

విద్యార్థి పేరు: ___________________________ రోల్ నం.: __________

**సిలబస్:** పాఠాలు: చదువు, నాయనమ్మ, శతక సుధ, అమ్మ జ్ఞాపకాలు, పల్లె అందాలు, ప్రేరణ; ఉపవాచకం: అద్భుతమైన సెలవులు, రుద్రమదేవి; సంబంధిత భాషాంశాలు

**సూచనలు:**

1. ఈ ప్రశ్నాపత్రంలో రెండు భాగాలు ఉన్నాయి. పార్ట్ – A (60 మార్కులు) కు మొదటి 2 గంటల 15 నిమిషాలలో జవాబు పత్రంలో సమాధానాలు రాయాలి.
2. పార్ట్ – B (భాషాంశాలు, 20 మార్కులు) కు చివరి 30 నిమిషాలలో ప్రశ్నాపత్రంపైనే జవాబులు రాయాలి.
3. ప్రశ్నల సంఖ్యను సరిగా వేసి, స్పష్టమైన దస్తూరీతో జవాబులు రాయండి.

## పార్ట్ – A

సమయం: 2 గంటల 15 నిమిషాలు మార్కులు: 60

### I. అవగాహన – ప్రతిస్పందన (20 మార్కులు)

*కింది పద్యాన్ని చదివి, ప్రశ్నలకు జవాబులు రాయండి. (5 × 1 = 5)*

ఉప్పు కప్పురంబు నొక్క పోలికనుండు
చూడ చూడ రుచుల జాడ వేరు
పురుషులందు పుణ్య పురుషులు వేరయా
విశ్వదాభిరామ వినురవేమ

1. ఈ పద్యంలో పోల్చబడిన రెండు వస్తువులు ఏవి?
2. ఉప్పు, కర్పూరం ఏ విషయంలో ఒకేలా ఉంటాయి?
3. వాటి మధ్య భేదం ఎప్పుడు తెలుస్తుంది?
4. మనుషులలో ఎవరు వేరుగా ఉంటారని కవి చెప్పాడు?
5. ఈ పద్యం రాసిన కవి ఎవరు?

*కింది గద్యాన్ని చదివి, ప్రశ్నలకు జవాబులు రాయండి. (5 × 1 = 5)*

హనుమకొండలోని వేయి స్తంభాల గుడి కాకతీయుల శిల్పకళకు గొప్ప ఉదాహరణ. దీనిని క్రీ.శ. 1163లో కాకతీయ రాజు రుద్రదేవుడు నిర్మించాడు. ఈ గుడిలో శివుడు, విష్ణువు, సూర్యుడు అనే ముగ్గురు దేవతలకు మూడు గర్భగుడులు ఉన్నాయి. అందుకే దీనిని త్రికూటాలయం అంటారు. గుడి ముందు నల్లరాతితో చెక్కిన పెద్ద నంది విగ్రహం సందర్శకులను ఆకట్టుకుంటుంది. వందల ఏళ్ళు గడిచినా ఈ రాతి స్తంభాల అందం చెక్కుచెదరలేదు.

6. వేయి స్తంభాల గుడి ఎక్కడ ఉంది?
7. ఈ గుడిని ఎవరు నిర్మించారు?
8. ఈ గుడిని ఏ సంవత్సరంలో నిర్మించారు?
9. ఈ గుడిని త్రికూటాలయం అని ఎందుకు అంటారు?

educationobserver.com

10. గుడి ముందు ఉన్న విగ్రహం ఏది?

*కింది ప్రశ్నలలో ఏవైనా రెండింటికి 4–5 వాక్యాలలో జవాబులు రాయండి. (2 × 5 = 10)*

11. ఏవైనా రెండింటికి జవాబులు రాయండి:

(a) ‘అమ్మ జ్ఞాపకాలు’ పాఠం చదివిన తర్వాత మీ అమ్మ గురించి మీకు కలిగిన భావాలను రాయండి.

(b) ‘ప్రేరణ’ పాఠం ద్వారా మీరు పొందిన స్ఫూర్తిని వివరించండి.

(c) ‘అద్భుతమైన సెలవులు’ పాఠం ఆధారంగా సెలవులను ఉపయోగకరంగా ఎలా గడపవచ్చో రాయండి.

## II. వ్యక్తీకరణ – సృజనాత్మకత (40 మార్కులు)

*ప్రతి ప్రశ్నలో (a) లేదా (b) లో ఒకదానికి జవాబు రాయండి. (4 × 10 = 40)*

12. (a) ‘చదువు’ పాఠం సందేశాన్ని సొంతమాటల్లో వివరించండి. చదువు వల్ల కలిగే లాభాలను రాయండి.

**లేదా**

(b) మీ నాయనమ్మ లేదా అమ్మమ్మ గురించి ఒక చిన్న వ్యాసం రాయండి.

13. (a) “మా ఊరి పండుగ” అనే అంశంపై వ్యాసం రాయండి.

**లేదా**

(b) “పరిశుభ్రత – ఆరోగ్యం” అనే అంశంపై వ్యాసం రాయండి.

14. (a) పాఠశాల గ్రంథాలయానికి కథల పుస్తకాలు కావాలని కోరుతూ ప్రధానోపాధ్యాయునికి లేఖ రాయండి.

**లేదా**

(b) “నీటిని వృథా చేయవద్దు” అనే అంశంపై ఒక కరపత్రం తయారు చేయండి.

15. (a) ఒక విద్యార్థికి, ఉపాధ్యాయునికి మధ్య “చదువు” గురించి జరిగే సంభాషణను (కనీసం 8 వాక్యాలు) రాయండి.

**లేదా**

(b) “పల్లెటూరు” అనే అంశంపై ఒక చిన్న కవిత (కనీసం 8 పంక్తులు) రాయండి.

educationobserver.com

## పార్ట్ – B: భాషాంశాలు

సమయం: 30 నిమిషాలు    మార్కులు: 20

### I. పదజాలం

*సరైన జవాబును ఎంచుకొని, దాని అక్షరాన్ని బ్రాకెట్‌లో రాయండి. (10 × 1 = 10)*

1. 'అంబరం' అనే పదానికి అర్థం [ ]
 (A) ఆకాశం (B) నేల (C) సముద్రం (D) కొండ
2. 'కుసుమం' అనే పదానికి అర్థం [ ]
 (A) పువ్వు (B) పండు (C) ఆకు (D) కాయ
3. 'చంద్రుడు' అనే పదానికి పర్యాయపదాలు [ ]
 (A) శశి, సుధాకరుడు (B) రవి, భానుడు
 (C) అగ్ని, అనలుడు (D) వాయువు, పవనుడు
4. 'భూమి' అనే పదానికి పర్యాయపదాలు [ ]
 (A) ధరణి, పుడమి (B) గగనం, అంబరం
 (C) జలం, నీరు (D) అగ్ని, అనలం
5. 'ఉదయం' అనే పదానికి వ్యతిరేక పదం [ ]
 (A) అస్తమయం (B) ప్రభాతం (C) వేకువ (D) పగలు
6. 'గెలుపు' అనే పదానికి వ్యతిరేక పదం [ ]
 (A) ఓటమి (B) విజయం (C) జయం (D) బహుమతి
7. 'భక్తి' అనే పదానికి వికృతి [ ]
 (A) బత్తి (B) భక్త (C) బక్కి (D) భత్తి
8. 'పుస్తకం' అనే పదానికి వికృతి [ ]
 (A) పొత్తం (B) పుత్తకం (C) పుస్తి (D) పోతకం
9. 'ఆరోగ్యమే ______' – సామెతను పూరించండి [ ]
 (A) మహాభాగ్యం (B) మహాధనం (C) మహాబలం (D) మహావిద్య
10. 'ఆజ్ఞ' అనే పదానికి వికృతి [ ]
 (A) ఆన (B) అజ్జ (C) ఆగ్న (D) అన్న

### II. వ్యాకరణం

*సరైన జవాబును ఎంచుకొని, దాని అక్షరాన్ని బ్రాకెట్‌లో రాయండి. (10 × 1 = 10)*

11. 'విద్యాలయం' (విద్యా + ఆలయం) – ఇది ఏ సంధి? [ ]
 (A) సవర్ణదీర్ఘ సంధి (B) గుణ సంధి
 (C) అత్వ సంధి (D) ఉత్వ సంధి
12. 'మహేంద్రుడు' (మహా + ఇంద్రుడు) – ఇది ఏ సంధి? [ ]
 (A) గుణ సంధి (B) సవర్ణదీర్ఘ సంధి
 (C) ఇత్వ సంధి (D) అత్వ సంధి
13. 'ఏమంటివి' (ఏమి + అంటివి) – ఇది ఏ సంధి? [ ]
 (A) ఇత్వ సంధి (B) ఉత్వ సంధి (C) అత్వ సంధి (D) గుణ సంధి
14. 'తల్లిదండ్రులు' – ఇది ఏ సమాసం? [ ]
 (A) ద్వంద్వ సమాసం (B) ద్విగు సమాసం
 (C) బహువ్రీహి సమాసం (D) తత్పురుష సమాసం
15. 'ముల్లోకాలు' – ఇది ఏ సమాసం? [ ]
 (A) ద్విగు సమాసం (B) ద్వంద్వ సమాసం
 (C) కర్మధారయ సమాసం (D) బహువ్రీహి సమాసం

educationobserver.com

16. 'ను, ని, కూర్చి, గురించి' – ఇవి ఏ విభక్తి ప్రత్యయాలు? [ ]
(A) ద్వితీయా (B) తృతీయా (C) చతుర్థీ (D) పంచమీ

17. 'యొక్క' ఏ విభక్తి ప్రత్యయం? [ ]
(A) షష్ఠీ (B) సప్తమీ (C) ప్రథమా (D) పంచమీ

18. "రేపు మేము ఊరికి వెళ్తాము" – ఇది ఏ కాలం? [ ]
(A) భవిష్యత్కాలం (B) భూతకాలం
(C) వర్తమానకాలం (D) తద్ధర్మార్థకం

19. "ఆ భవనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి" – ఇందులోని అలంకారం [ ]
(A) అతిశయోక్తి (B) ఉపమా (C) రూపకం (D) ఉత్ప్రేక్ష

20. 'అతడు' – ఇది ఏ భాషా భాగం? [ ]
(A) సర్వనామం (B) నామవాచకం (C) క్రియ (D) విశేషణం

* * *

educationobserver.com